జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో

50%

రాయితీ








ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం। 9। జూన్। 2025 పేజీలు 4


# మృగశిర కార్తె.. చేపలకు గిరాకీ





ఎల్లారెడ్డి జూన్ 8 (ప్రజా జ్యోతి )

మృగశిర కార్తె ప్రవేశం సందర్భంగా ప్రతి ఇంట్లో చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది. ఆదివారం మృగశిర కార్తె సందర్భంగా  ఎల్లారెడ్డి పట్టణంలోని చేపల మార్కెట్లతోపాటు చుట్టుపక్కల గ్రామాలలో చెరువుల వద్ద సందడి నెలకొంది. రోహిణి కార్తె వెళ్లిపోయి మృగశిర కార్తె రావడంతో శరీరంలో కలిగే చిరు మార్పులను తట్టుకోవడానికి మృగశిర కార్తె తొలి రోజున చేపల ఆహారం పూజించడం మంచిదన్న విశ్వాసం ఉండడంతో ప్రజలు చేపలు కొనుగోలు పట్ల ఆసక్తి చూపారు. దీంతో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా చేపలను విక్రయించారు. సమీపంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల వద్ద తెల్లవారుజామున నుంచి చేపలను కొనేందుకు జనాలు ఏగబడ్డారు. తమకు నచ్చిన చేపల రకానికి కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడంతో వినియోగదారులతో కిటకిటలాడయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం మత్స్యకారులు చెరువుల కుంటలో పుష్కలంగా నీళ్లు ఉండడంతో పెద్ద ఎత్తున చేపలు పట్టి గ్రామాలలో విక్రయించారు. చేపలు కిలోకి 120, 150, 200 పైగా ధరలు పలికి వివిధ చేపల విక్రయాల్లో గ్రామాల్లో మార్కెట్లో ప్రజలతో సందడి నెలకొంది.

# నయనానందకరం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 8.

కూచిపూడి కళాక్షేత్రం వార్షికోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కళాభారతిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించగా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటి ఆమని, తెలంగాణ ఫిల్మ్ చాంబర్ చైర్మన్ రామకృష్ణాగౌడ్, టీవీ నటుడు ప్రభాకర్ హాజరయ్యారని కళాక్షేత్రం వ్యవస్థాపకుడు, జాతీయ నృత్య కళాకారుడు వంశీ ప్రతాప్ గౌడ్ తెలిపారు. అనంతరం కళాక్షేత్రం చిన్నారులు వివిధ రకాల నృత్యరూపాలను ప్రదర్శించారు. కళాభిమానులు కార్యక్రమాలను వీక్షించి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాకారులు, పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.








## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్, జూన్ 8:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ గారి అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం బీ ఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపినాథ్ చేసిన కృషిని, ఆయన యువజన నేతగా, సినీ నిర్మాతగా సాధించిన విజయాలను గుర్తు చేసుకున్న జీవన్ రెడ్డి మాగంటి గోపినాథ్ కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.



## అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలి

- ప్రభుత్వ సలహాదారుకు వినతి పత్రం ఇచ్చిన జనగామ గ్రామస్తులు

**బిబిపేట ప్రజాజ్యోతి జూన్ 8.** అసైన్డ్ భూములకు శాశ్వతమైన హక్కులు కల్పించాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ని బీబీపేట మండలం జనగామ గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి పేట గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన షబ్బీర్ అలీ నీ కలిసి అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు లేకపోవడంతో భూ యజమానులు తమ భూమి ఎప్పుడు ప్రభుత్వం తీసుకుంటుందోనని మదన పడుతున్నారని అందుకోసం అసైన్మెంట్ భూములకు స్వాస్థ్యకులు కల్పించాలని కోరుతున్నామని జనగామ గ్రామానికి చెందిన పాత స్వామి, పాత రాములు, పాత గోపి తదితరులు షబ్బీర్ అలికి వినతిపత్రం అందజేశారు.

# ఆలయ అభివృద్ధికి కృషి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్..



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 8.** చాముండేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఎప్పుడు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో చాముండేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ గా పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, ధర్మకర్తలుగా నార్ల వెంకటేశం, నగ్రాగుల ఎల్లయ్య, నిమ్మ రాజేశ్వరి, పులే బోయిన రమేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై సందర్భంగా మాట్లాడారు. దోమకొండ చాముండేశ్వరి ఆలయం మహిమగల దేవత అని ఆలయ అభివృద్ధి కోసం గతంలో ప్రభుత్వపరంగా, సొంత నిధులను సైతం అందించి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు మహంకాళి జాతరకు బోనాలు పెట్టుకునేందుకు షెడ్డు ఏర్పాటుకు కొంతమంది విరాళా ధాతల తోపాటు తాను ప్రభుత్వ సహకారంతో పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు భక్తి మార్గంతో పాటు అందరికీ ఉపయోగపడే పనులను సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి చేయాలని అన్నారు. చాముండేశ్వరి ఆలయం ప్రస్తుతం ప్రభుత్వ దేవాదాయశాఖ ఆధీనంలో ఉంటుందని భక్తుల సౌకర్యం కోసం ఆలయంలో మరింత రూపురేఖలు మార్చుకోవాలని అన్నారు. అందరి కృషి ఉంటేనే ఆలయాల అభివృద్ధి తో పాటు గ్రామాల అభివృద్ధి ముందుకు సాగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు దోమకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 8.** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్ పాల్గొని ఈ అపూర్వ కలయికలో గత 35 సంవత్సరాలుగా విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుసుకొని ఫరీద్ పెట్ గ్రామ%శీ% లో ఉన్న ప్రైమరీ హై స్కూల్ పాఠశాలల తరగతుల గదులు నాడు నేడు పాఠశాల ఏ విధంగా ఉండేదో దానికి రూపురేఖలు ఆహ్లాదకరమైన ఆటవస్తులు ప్రహరీ గోడ నూతన అంగులతో రంగులు సోలార్ లైట్లు కంప్యూటర్ ల్యాబ్ మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ గ్రౌండ్ ఫ్లోర్ కావలసిన మరమతులు చేసి మరియు గ్రామంలో చదువుకున్న ఉద్యోగులు వృత్తి నిపుణులు పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలతో చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. మరియు అప్పుడు బోధించిన గురువులను ఉపాధ్యాయులు సన్మానం చేసి పాదాభివందనం చేశారు. మరియు చదువుకున్న విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు



రూపన బహుమతులు అందించారు. మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్, కామారెడ్డి తొలి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ప్రముఖ విద్యావేత్త వ్యాపార పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొని బడికి కావలసిన అన్ని అవసరతలు ఆర్థిక వనరులు ప్రభుత్వపరంగా గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా వ్యక్తిగతంగానే అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు మరియు పూర్వ ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానం చేసి మెమొంటోలు, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రతి ఒక్కరు పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## మహనీయుల విగ్రహాలకై వినతి పత్రం

బిబిపేట ప్రజాజ్యోతి జూన్ 8. బీబీపేట మండలంలోని జనగామ మర్రి వద్ద కూడలిలో చత్రపతి శివాజీ, మహారాజ్ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్, మహాత్మ పూలే యొక్క విగ్రహాలకు అనుమతి ఇప్పించగలరని జనగామ అంబేద్కర్ సంఘం సభ్యులు బిబిపేట మండల కమిటీ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ లకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, పరకాల రవి, అంబేద్కర్ సంఘం నాయకులు ఆకుల బాబు, బెల్లె రాజబాబు, పాత స్వామి, జనగామ గణేష్, ఆకుల దయాకర్, పాత అశోక్, దినేష్, నర్మల్ రామచంద్రం, నాని, పాత గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 8.** కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించి అనంతరం హరిజన వాడ లోని ఇల్లు లేని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది. ఆదివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇంద్రమ్మ ఇల్లు పనులను ముగ్గువేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టించి హామీలను అమలు చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ దళితుల ఇంటి పార్టీ కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి కామారెడ్డి నియోజకవర్గానికి 3028 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం.




## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50% రాయితీ

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి జూన్ 8** కామారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఫీజులో 50% రాయితీ కల్పిస్తూ డీఈవో రాజు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ .. కామారెడ్డి యూనిట్ జూన్ 2న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్కు విజ్ఞప్తి చేసింది. స్పందించిన కలెక్టర్ ఫీజు రాయితీకి ఆమోదం తెలిపారు.

## ప్రమాదానికి నిలయంగా కట్టకింద తండా ట్రాన్స్‌ఫార్మర్



తండా మధ్యలోనే డీటీఆర్ ట్రాన్స్ఫార్మర్ పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి వానాకాలం ప్రారంభం కావడంతో భయాందోళనలో తాండవాసులు

**ఎల్లారెడ్డి జూన్ 8 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని కట్టకింది తండాలో మధ్యలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ప్రమాదానికి నిలయంగా మారుతున్నాయి. ఈ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని తాండవాసులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎవరు కూడా పట్టించుకోవడంలేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. కింద డ్రైనేజీ మరో పక్కనా సీసీ రోడ్డు సీసీ రోడ్డుకు అనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ డేంజర్ జోన్ లో ఉన్నాయి. ట్రాన్స్ఫార్మర్ పక్క నుంచి పశువులు మేకలు కోళ్లు గొర్రెలు మూగజీవులు నిత్యం వెళుతూ ఉంటాయి. ఎప్పుడు ఈ ప్రమాదం జరుగుతుందో తండావాసులు భయాందోళన చెందుతున్నారు. పొలాలలో ఉండే ట్రాన్స్ఫార్మర్లు ఊరి మధ్యలో బిగించారని, ట్రాన్స్ఫార్మర్ ను తీసి వేరేచోట బిగించాలని ఎన్నోసార్లు విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినా కూడా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కనీసం కంచే కూడా లేదు. అది భూమికి సమంతరంగా ఏర్పాటు చేశారు ఓ ఇంటి ముందు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారం వరకు ఎటువంటి రక్షణ ఏర్పాటు చేయాలి. విద్యుత్ సరఫరా ఫీజుల వైర్లు ట్రాన్స్ఫార్మర్లకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన వైర్లన్నీ ఆ ట్రాన్స్ఫార్మర్ వద్ద వేలాడుతున్నాయి. ట్రాన్స్ఫార్మర్ ఉన్న ప్రాంతంలో నివాస గృహాలు ఉన్నాయి. గృహ నివాసంలో ఉండే చిన్నపిల్లలు ప్రతినిత్యం ఆ ప్రాంతంలో ప్రతినిత్యం ఆటలాడుకుంటారు. చిన్నపిల్లలకు అంది ఎత్తు ఉన్న ట్రాన్స్ఫార్మర్ వల్ల చిన్న పిల్లలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. కనీసం ఫీజులు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ప్రాంతంలో ఎటువంటి రక్షణ లేకుండా విద్యుత్ శాఖ అధికారులు వదిలేశారు. పిల్లలు ఆదమసి ఏదైనా వైరు తగిలితే ప్రాణ నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదాలకు అనువుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కట్టకింద తాండ కోరుతున్నారు. అంతేకాకుండా ఇళ్లకు అతి దగ్గరలోని విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. వీటి వల్ల కూడా ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని రైతు పొలానికి ట్రాన్స్ఫార్మర్ను పొలాలలో బిగించాలని ప్రజలు కోరుతున్నారు.





## శ్రీ భక్త మార్కండేయ నూతన దేవాలయం ఏర్పాటు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 8:** కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్ ఆలయ కమిటీ అద్వర్యం లో మార్కండేయ మందిరం నిర్మాణ దాతలను ఘనంగా సన్మనించారు. ఈ సందర్భంగా బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కాముని సుదర్శన్ నేత ని ఘనంగా సన్మనించి ఆలయ జ్ఞాపిక అందించడం జరిగినదిఈ సంద్భంగా కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చాట్లా రాజేశ్వర్ మాట్లాడుతూ పద్మశాలిల ఐక్యత కోసం, అన్ని రంగాల్లో చైతన్యం కోసం కాముని సుదర్శన్ నేత ఎంతో కృషి చేస్తున్నారు అని భవిష్యత్లో కూడా ఇలాగే మార్కండేయ ఆలయ అభివృద్ధి కి, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి దాతల అందరి సహాయ సహకారం అందించాలి అని పద్మశాలి కులభా%శీ%దవుల అందరి సహకారంతో ముందుకు వెళ్తము అని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పద్మశాలి సంఘుల అధ్యక్షులు, కార్యదర్శిలు, జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ ఉపాధ్యక్షులు తదితర పద్మశాలి నాయకులు దూస వెంకట స్వామి,వెంకట నారాయణ, అంజనేయులు, రవి , అల్వాల గోపాల్, అల్వాల సతీష్,వెంకటి, దశరథం, సందీప్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, ఆలయ అర్చకులు, వేదపండితులు, మహిళలు,యువకులు, చిరంజీవి మార్కండేయ మహర్షి భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సామాజిక తెలంగాణ

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డీ మోహన్ రెడ్డి



**రామారెడ్డి జూన్ 8 (ప్రజా జ్యోతి)** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని అమలు చేస్తుం దని ఆదివారం జిల్లా పరిషత్ మాజీ ఫోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి ఒక్క ప్రకటనలో తెలిపారు. బిజీ ఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించి రాజ్యాధికారాన్ని ఇవ్వడం కాంగ్రెస్, రేవంత్ రెడ్డితో నే సాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కుల మతాలక హితంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మంత్రి పదవుల కేటాయింపుల్లో దళితులకు, బీసీలకు కేటాయించిన మంత్రి పదవులే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల పాలనలో సామాజిక న్యాయం జరగకపోవడానికి టీఆర్ఎస్ ప్రభుత్వమే నని ఎద్దేవ చేశారు



## సుదర్శన నరసింహ హోమం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 8.** మాచారెడ్డి మండలం నుండి చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా సుదర్శన నరసింహ హోమ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి సిరిసిల్ల నిజామాబాద్ మొదలగు జిల్లాలలో నుండి భక్తులు వచ్చి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో శ్రీధర్ రావు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# 'హక్కుల వకీలు' బాలగోపాల్

( జూన్ 10 బాలగోపాల్ జయంతి )

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి జూన్ 08 (ప్రజా జ్యోతి)**నిరంతర అధ్యయనం, విస్తృత విషయ పరిజ్ఞానం, వాగ్ధాటి రచనా కౌశలం, ఆత్మీయత, ఆచరణశీలత, నిబద్ధత, నిమగ్నత, కార్యదీక్ష, అంకితభావం మరియు మానవీయతా సుగుణం మొదలైన లక్షణాలన్నింటిని తనలో మూర్తీభవింపజేసుకున్న అపురూప మేధావి బాలగోపాల్. కశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా తలెత్తిన హక్కుల ఉల్లంఘనలపై ఆయన ఉద్యమించారు. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హక్కుల ఉద్యమాలకు ఆయన దశ-దిశని నిర్దేశించి వెన్నుదన్నుగా నిలిచారు.

## బాలగోపాల్ మధ్య తరగతి..!

బ్రాహ్మణ పండిత కుటుంబంలో 1952, జూన్ 10 నాడు నాగమణి, పార్థనాథశర్మ దంపతులకు జన్మించారు. ఆయన నిరంతరం పేద, దళిత, గిరిజన, మైనారిటీ మరియు బలహీన వర్గాల అభ్యున్నతికి తన కార్యక్షేత్రం ద్వారా కృషి చేశారు. ఆయన గణితశాస్త్ర విద్యార్థి అయిననూ చరిత్ర, తత్వశాస్త్రం మరియు అర్థశాస్త్రం లను విస్తృతంగా అధ్యయనం చేసి సమాజ పోకడలని సునిశితంగా పరిశీలించారు. రాజ్యాంగంలో హక్కుల అమలుకు పటిష్టమైన చర్యలు తీసున్ననూ నిరంకుశ ప్రభుత్వాల అణచివేత విధానాల వల్ల పౌరులు ఆయా హక్కులు పొందలేకపోవడాన్ని చూసి చలించి అందరూ హక్కులు పొందే స్థితి ఒనగూడాలని ఆశించి హక్కుల ఉద్యమ దిశగా ఆయన తన ప్రస్థానాన్ని కొనసాగించారు.

## బాలగోపాల్ వరంగల్ లోని రీజినల్ ఇంజినీరింగ్..!

కాలేజీలో ఎం.ఎస్సీ అప్లైడ్ మాథ్స్ ని అభ్యసించి అక్కడే డాక్టరేట్ చేస్తున్న క్రమంలో అక్కడ జరుగుతున్న రాడికల్ విద్యార్థి సంఘం కార్యక్రమాలను సునిశితంగా పరిశీలించి రాజకీయ, తాత్విక సంఘర్షణలకు లోను అయ్యారు. నమ్మిన రాజకీయాల కోసం విద్యార్థులు ప్రాణాలు పణంగా ఇవ్వడం ఆయనలో సంఘర్షణలు రేకెత్తించాయి. కమ్యూనిస్టులు వాస్తవాన్ని అతిశయం చేసి చెప్తారని మొదట్లో నమ్మిన



బాలగోపాల్ కమ్యూనిస్టులు తమ విశ్వాసాల కోసం ప్రాణాలు పణంగా పెట్టడాన్ని గమనించిన తర్వాత ఆయన కమ్యూనిస్టుల పట్ల ముఖ్యంగా విప్లవ కమ్యూనిస్టుల పట్ల తన వైఖరిని పూర్తిగా మార్చుకున్నారు. క్రమంగా ఆయనలో తాత్విక అన్వేషణ మొదలై సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు అవగతం చేసుకొని వాటిని విశ్లేషించి తన గమ్యాన్ని నిర్దేశించుకున్నారు.

## రాడికల్ విద్యార్థి సంఘం నాయకులు..,!

సూరపనేని జనార్ధన్ ఎన్ కౌంటర్, జన్ను చిన్నాలు హత్యా సంఘటనల తర్వాత ప్రజల కోసం ఒక క్రియాశీల కార్యకర్తగా పనిచేయాలని బాలగోపాల్ బలంగా నిర్ణయించుకొని 1981 లో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘంలో చేరారు. వరంగల్ రాజకీయ పరిస్థితులు లెక్కల మేధావిగా ఉన్న బాలగోపాల్ ని హక్కుల కార్యకర్తగా తీర్చిదిద్దాయి. 1983 లో ఖమ్మంలో జరిగిన పౌర హక్కుల రాష్ట్ర రెండవ మహాసభలో బాలగోపాల్ ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో తాను చేస్తున్న గణితశాస్త్ర అధ్యాపక ఉద్యోగం ఉద్యమాలకు అడ్డు రావడంతో ఆయన ఆ ఉద్యోగాన్ని సైతం తృణీకరించి పూర్తికాలపు హక్కుల కార్యకర్తగా కొనసాగారు. బాలగోపాల్ పౌర హక్కుల సంఘంలో గుణాత్మక మార్పులు తీసుకువచ్చి హక్కుల ఉద్యమంలో నూతన ఒరవడులతో ఉద్యమించారు. కాని పరిణామ క్రమంలో తానై తీర్చిదిద్దిన పౌర హక్కుల సంఘం నుండి ఆయన వైదొలిగి 1998, అక్టోబర్ 11 నాడు 'మానవ హక్కుల వేదిక'ను స్థాపించారు.

## బాలగోపాల్ పౌర హక్కుల సంఘంలో...!

పనిచేస్తున్న సమయంలో బెంగళూర్ విశ్వవిద్యాలయం నక అనుబంధంగా ఉన్న వివేకానంద న్యాయ కళాశాలలో ఎల్. ఎల్. బి. న్యాయ విద్యా డిగ్రీని అభ్యసించి 1997 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా తన పేరుని నమోదు చేయించుకున్నారు. ఆయన న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించక పూర్వమే చట్టాలు, న్యాయశాస్త్రంలో ఉన్న ఆసుపాసులు మరియు తర్కాన్ని సమగ్రంగా అవగాహన చేసుకోవడంలో నిష్ణాతులుగా పేరు గడించిన బాలగోపాల్ కి పెద్దగా సీనియర్ న్యాయవాదుల అవసరం ఎంతమాత్రం రాలేదు. కాని చట్టం యొక్క పని విధానంలో ముందుకు వెళు‌్తన్నప్పుడు ప్రొసీజర్ విధానంలో ఆయన సీనియర్ న్యాయవాది కె. జి. కన్నాబిరాన్ దగ్గర సలహాలు తీసుకొని ఆ ప్రకారం ముందుకు సాగారు.

## బాలగోపాల్ ప్రధానంగా హక్కుల ఉల్లంఘనలకు..!

సంబంధించిన కేసులలో వాటివల్ల నష్టపోయిన బాధితుల పక్షం నిలబడి వారి తరపున కోర్టులలో వాదించే అవకాశం ఉన్నంత మేరకు వాదించి చట్ట ఫలితాలను వారికి అందించారు. ఆయన ఉచితంగా చాలా కేసులు వాదించారు. అతి తక్కువ రుసుములు తీసుకుని వాదించే న్యాయవాదులలో బాలగోపాల్ అరుదైన న్యాయవాది. కేసులతో వచ్చిన వారికి గొప్ప నమ్మకాన్ని కల్పిస్తూ కేసులని తప్పకుండా గెలుస్తామన్న ఆశావహ ధృక్పథాన్ని ఆయన కల్పించేవారు. దళితులు, గిరిజనులు, కార్మికులు, ఉద్యోగులు మరియు భూవివాదాలకు సంబంధించిన అన్ని కేసులను ఆయన వాదించారు. అలాగే లేబర్ కోర్ట్, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటిటివ్ ట్రిబ్యునల్ , సెంట్రల్ అడ్మినిస్ట్రేటిటివ్ ట్రిబ్యునల్ మరియు లేబర్ కమిషన్ ఆఫీసుల కేసులను కూడా ఆయన వాదించారు. నక్సలైట్లకు సంబంధించి అనేక హెబియస్ కార్పస్ పీటీషన్స్ లను వేసి సబంధిత వ్యక్తులను కోర్టులకు హాజరుపరిచేలా ఆయన నిరంతర కృషి చేశారు. న్యాయాన్ని న్యాయంగా అందింపజేయడంలో బాలగోపాల్ కి మరెవరూ సాటి రారు.

## చుండూరు హత్యాకాండ..!

కేసులో బాలగోపాల్ బాధిత దళితులకు అండగా నిలబడి హైకోర్టులో అత్యున్నత వాదనలు వినిపించి దళిత హక్కులకు బాసటగా నడిచారు. అదేవిధంగా 'షెడ్యూల్డ్ ట్రైబల్స్ అండ్ అదర్ ట్రడిషన్ ఫారెస్ట్ డ్వెల్లర్స్ యాక్ట్'ని అమలు చేయడం కోసం గిరిజనులు చేసిన పోరాటానికి బాలగోపాల్ బాసటగా నిలిచి కోర్టులో ఆ చట్టాన్ని గెలిపించడంలో అసామాన్యమైన కృషి చేశారు. ఈ చట్టం ద్వారా గిరిజనులకు 2009 లో భూములు పంచబడ్డాయి. బాలగోపాల్ చేసిన ముఖ్యమైన కేసులలో అత్యంత ముఖ్యమైన కేసు ఎన్ కౌంటర్ ల కేసు. 'పోలీసులకు ప్రాణం తీసే హక్కు లేదు అని, పోలీసులు ఎన్ కౌంటర్ ల నుండి తప్పించుకోవడానికి వీలు లేదు అని, పోలీసులపై కూడా హత్యాచారం కింద కేసులు పెట్టవచ్చు' అని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో బాలగోపాల్ అత్యున్నతమైన బలమైన వాదనలు వినిపించి 'పోలీసులపై కూడా న్యాయ విచారణని జరిపించాలి' అనే తీర్పుని బాలగోపాల్ తీసుకురాగలిగారు. ఆ తీర్పుని తీసుకురావడం వెనకాల బాలగోపాల్ 30 ఏళ్ల నిర్విరామ కృషి ఉంది. అనేక హక్కుల సంఘాలతో మిళితమైన ఈ కేసులో బాలగోపాల్ తో పాటు కె.జి.కన్నాబిరాన్, బొజ్జా తారకం తదితరులు తమ వాదనలు వినిపించారు.

## బాలగోపాల్ లో 'అసమానతలు లేని సమాజం...!

ఆవిష్కరింపబడాలి' అనే ఆదర్శం బలంగా ఉండేది. ప్రతి మనిషికి ఒకే విలువ ఉండే సమాజం ఉన్నప్పుడు, ప్రతి హక్కుని ప్రతి మనిషి అమలు చేయించుకోగలిగిననాడు అసమానతలు లేని సమాజం తద్వారా సమసమాజం సాధ్యం అవుతుంది' అన్ని ఆయన బలంగా విశ్వసించారు. హక్కుల నిరాధారణకు గురైనప్పుడు ప్రజలు చైతన్యంతో గొంతెత్తి ప్రశ్నించినప్పుడు హక్కులు అమలు కాబడుతాయని బాలగోపాల్ విశ్వసించారు. న్యాయాన్ని పొందేందుకు ఉద్యమించాల్సిందేనని ఆయన నిర్దేశించారు. హక్కుల అమలు కోసం ఒక వైపు హక్కుల ఉద్యమాల్లో పోరాటాలు సాగించి మరో వైపు వాటికి సమాంతరంగా న్యాయవాదిగా నిరంతరం బాధితుల పక్షాన నిలబడి ఎన్నో కేసులు వాదించి 'అత్యంత నిబద్ధత గల న్యాయవాది'గా చరిత్ర సృష్టించి ప్రజా హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న బాలగోపాల్ 2009, అక్టోబర్ 8 నాడు మరణించిననూ 'చెరగని హక్కుల స్ఫూర్తి'గా వెలుగొందుతున్నారు.



# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలి

## -బడిబాట.. ప్రచారంలో ఉపాధ్యాయులు

**నాగిరెడ్డిపేట్,జూన్8(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మల్తూమ్మెద గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులను పాఠశాలలో చేర్పించుటకు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రధానోపాధ్యాయులు బట్టు వెంకట్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలలో మంచి నైపుణ్యము,ఉన్నత విద్యార్హతలు కల ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లలకు అన్ని విధాల విద్యా సంబంధమైన విషయాలు,వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందించుటకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలకు సంసిద్ధులను చేస్తూ వారు మంచి ప్రయోజకులు అయ్యే విధంగా అన్ని విధాల వారికి సహాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్వాల,దిగంబర్ మోహినూద్దీన్,మహిపాల్,లక్ష్మి,తులసి తదితరులు పాల్గొన్నారు.